
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
సోమవారం 15 జనవరి 2024


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

# సంస్కృతి సంప్రదాయాల్లో ముగ్గులకు ఎంతో విశిష్టత

- బీఆర్ఎస్ నాయకులు అబేద్
- ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

**: పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ముగ్గులకు ఎంతో విశిష్టత ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని ముత్తంగి సాయి ప్రియ కాలనీ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని గత 11 సంవత్సరాలుగా మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు వాషింగ్ మిషన్, రెండవ బహుమతి,గ్రైండర్, మూడవ బహుమతి మిక్సీ, నాలుగో బహుమతి ఎలక్ట్రిక్ కుక్కర్ తో పాటు పోటీలో పాల్గొన్న 170 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్,గ్రామ సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మే రాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్,రామకృష్ణ, అబ్దుల్ ఫయిజ్, సోహెల్, అబ్దుల్ ఖదీర్, వెంకటేష్, అర్జున్, మహిళలు పాల్గొన్నారు.

# ఆనందాల...

## లోహిరి సంక్రాంతి

భోగి, సంక్రాంతి, కనుమ ప్రాముఖ్యత





# ఎస్.విజయ్ అమృత్‌కు నల్సార్ కాలేజీ ఆఫ్ లా లో సీటు



చార్మినార్, మేజర్ న్యూస్ : అఖిల భారత స్థాయిలో నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ( క్లాట్ 2024 పి.జీ ) లో జాతీయ స్థాయిలో 66 వ ర్యాంకు సాధించి నల్సార్ కాలేజీ ఆఫ్ లా లో ఎస్ . విజయ్ అమృ్యాఎత్ సీటును సాధించారు.ఎంపిసి చదివిన వారికి ఐఐటీ జేఈఈ మెయిన్స్,బైపిసి చదివిన వారికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎయిమ్స్) ఏ విధంగా ఉంటుందో లా చదివే వారికి నల్సార్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించే ( క్లాట్- 2024 ) ఎక్సామినేషన్ ఆ విధంగా ఉంటుంది. కొన్ని వేలమంది లా పూర్తి చేసుకున్న విద్యార్థులు పోటీ పడే ఎల్ఎల్ఎం (పీజీ ) కోర్సు లో సీటు రావడంతో అనేక మంది ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యాపకులు, మహాత్మా గాంధీ లా కళాశాల అధ్యాపకులు, హైకోర్టు ఆఫ్ తెలంగాణ న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి చేరడానికి నల్సార్ కాలేజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన సైబర్ క్రైమ్ డిప్లొమా కోర్సులో యూనివర్సిటీ ప్రథముడిగా (ఫస్ట్ ర్యాంక్) సాధించిన విజయ్ అమృ్యాఎత్ ను ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏక్ నాథ్ దున్గే తో కలిసి ఆవిష్కరించిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పాత సంవత్సరం జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొందళి సమాజ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, ముకయ్య, బస్సు రాము, వెంకటేష్ (దాన్),వెంకటేష్ యాదవ్, గొందళి సమాజ్ సంఘం సభ్యులు పి.సంజయ్ ,జి.దత్తు రావు ఏ.భగవాన్,జి. దత్తు,పి.దత్తాత్రేయ, జి.అనిల్,కే. సాయి,అంబదాస్ నితీష్ బాల్బీమ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతి సాంస్కృతిక సేవా సంస్థ వారిచే శారదానగర్‌లో ముగ్గుల పోటీలు



### విజేతలకు బహుమతుల ప్రధానం

వనస్థలిపురం,మేజర్న్యూస్ःవనస్థలిపురం శారదానగర్ కాలనీలో శనివారం సాయంత్రం కళాభారతి సాంస్కృతిక సేవా సంస్థ శారదానగర్ వారి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. సినియర్స్ విభాగంలో పి. విద్యారాణి, కె. శాంతి, కె. దివ్య, జూనియర్స్ విభాగంలో స్వాతి, సాయి మనోజ్ఞ, డి. భవ్య శ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. మగ్గుల పోటీలలో మొత్తం 24 మంది పాల్గొన్నగా పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహమతులు అందజేసి, న్యాయ నిర్ణేతలు జి. బాల అంజనాదేవి, యన్. పుష్పాంజలి, ఇందిరలను సంస్థ వారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాదరావు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె. ఎల్. నరసింహారావు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటి అధ్యక్షులు టి. యాదగిరిరావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్. హరిప్రసాదరావు, వి. ప్రదీప్‌రావు, ఎ.ఎల్. నరసింహారావు, డా. ఎస్. అప్పారావు, యన్. రామక్రిష్ణ, యస్. జ్ఞానేశ్వర్, కె. స్వర్ణలతారెడ్డి, యం. నాగలక్ష్మి, వై. అనిత, ఆర్. పద్మావతి, జయలక్ష్మి, యన్ షణ్ముఖి, సిహెచ్. వైష్ణవి, కె. ప్రవళిక, యం. అనురాధ, టి. పార్వతి, శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు. కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా ముగ్గుల పోటీల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాదరావు తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత





ఘట్‌కేసర్ రూరల్, మేజర్న్యూస్(జనవరి 14) : ఆధ్యాత్మిక చింతనతో మనిషికి మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట శ్రీ భూనీళ సమేతి రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయం లోగోదాదేవి కళ్యాణ మహోత్సవంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదివారం పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం దేవునికి కేటాయించాలని చెప్పారు. ఆధ్యాత్మిక చింతతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం అనందంగా ఉందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నం వడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మీకాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ భాగ్యలక్ష్మి, నాయకులు పోలగోని రాజేష్ గౌడ్, పోలగోని శివకుమార్ గౌడ్, నర్రి శ్రీశైలం, బొక్క బుచ్చిరెడ్డి, అశోక్, చంద్రారెడ్డి, చారి, వెంకట స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ జయసేన మెమోరియల్ హాల్



**ముషీరాబాద్/ మేజర్ న్యూస్ :** వెంకటేశ్వర కాలనీ లో ఇటీవల కన్నుమూసిన ప్రముఖ వ్యక్తి, విద్యావేత్త, గాయత్రి విశ్వకర్మ యూనివర్సిటీ వ్యవస్థాపకులు చింతాడ గిరినాథ శర్మ స్మృాఎతికి నివాళి.అనంతరం చోడా సాంబశివరావు రచించిన 'చిట్టి కథలు' పుస్తకావిష్కరణ.జరిగింది.ఈ నెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న వీర ధర్మజ స్వామి కి అభినందనకార్య క్రమాలు జరిగాయి. డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు చింతాడ ధనుంజయ రావు కొన్యాల శివానందం,ప్రధాన సంచాలకులు,విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం,పాల్గొన్నారు.



కాప్రా, మేజర్న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కృాఎతజ్ఞత సభ ఆదివారం కాప్రా సర్కిల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం , మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, ర్రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ నల్ల రాధాకృాఎష్ణ, రాష్ట్ర కమిటీ పి సురేందర్ రెడ్డి, కే సురేందర్, రెడ్డి, కే యాదిరెడ్డి, కే రాములు, సీతారామరెడ్డి, విద్యాసాగర్, అనంతలక్ష్మి, ఆంజనేయులు, సుదర్శన్ , రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యులు తో పాటు దాదావు ఉద్యమకారులు 200 మంది పాల్గొనడం జరిగింది

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జనవరి14)ః తెలం గాణ,వికారాబాద్ జిల్లా,నియోజకవర్గ ప్రజలందరికీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి14):ప్రజలందరికీ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి అని ఇది పల్లెల పండుగ... రైతుల పండుగ.. మొత్తంగా మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగని పేర్కొన్నారు.భోగి మంటలు, రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువస్తాయని పేర్కొన్నారు. భోగి...సంక్రాంతి.. కనుమ పండుగలను ప్రజలందరూ, ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని సమాజ హితానికి ఈ సంక్రాంతి శుభకరం కావాలని,ఇంటింటా సంతోషాలు,సౌభాగ్యాలు నింపాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.

## ఎన్జీఓస్‌కాలనీ చంద్ర కళావేదికపై ఆహుతులను అలరించిన దుర్యోదన (కు) తంత్రం

**ఆకట్టుకున్న కళాకారుల హావ భావాలు, పద్య పారవం**


**లబ్ద ప్రతిష్టులైన పెద్దలకు జీవిత సాఫల్య పురస్కారాల ప్రధానం**






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ చంద్ర కళా వేదికపై శ్రీ వడ్డీ వరలక్ష్మి, శ్రీ వడ్డీ శివశంకర రావు స్మారక జీవిత సాఫల్య పురస్కార ప్రధానం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన దుర్యోదన (కు) తంత్రం పౌరాణిక పద్య నాటకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నది. నాటక ప్రదర్శనలో కళాకారుల హావభావాలు, పద్య పఠనం ఆలరించింది. నాటక ప్రదర్శనను విక్షించిన నాటకాభిమానులు నటీ నటులను అభినందించకుండా ఉండలేక పోయారు. శ్రీ మతి వడ్డీ వరలక్ష్మి, శివశంకరరావు స్మారక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కతిక శాఖ వారి సహాయంతో తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఎన్జీఓస్‌కాలనీ వనస్థలిపురం వారి సహకారంతో రంగస్థల నటులు, దర్శకులు, ప్రయోక్త, రచయిత, న్యాయవాది వి. సూర్యప్రకాష్ నిర్వహణా సారద్యంలో జనవరి 12వ తేదీ సాయంత్రం శ్రీ మతి వడ్డీ వరలక్ష్మి, శివశంకరరావు స్మారక జీవిత సాఫల్య పురస్కారాలను మహా మహోపాధ్యాయ, భారతీ తీర్ద పురస్కార గ్రహీత డా. దోర్బాల ప్రభాకర శర్మ, శ్రీమతి లలిత దంపతులకు, శ్రీ మతి శ్రీ వేమూరి శ్రీనివాసశాస్త్రి స్మారక జీవిత సాఫల్య పురస్కారం భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సంస్కృత పండితులు ఆచార్యులు డా. పి.టి.బి.వి రంగాచార్యులు ఆండాళ్ దేవి దంపతులకు అందజేశారు. కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, సంఘ సేవకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి దంపతులకు అభినందన చందన సత్కారం చేశారు. సత్కార కార్యక్రమ నిర్వహణకు పెద్దలు వి.వి. సుబ్బారావు, జడ్జి కృష్ణమూర్తి, ఆచార్య వాసుదేవ, సి.హెచ్. మంగపతిరావు, తడకమళ్ల రామచంద్రరావు, పంపన వెంకటేశ్వర్‌రావులు హాజరై నాటకాల విశిష్టతను వివరించారు.

## జీవితమే కవిత్వంగా అమ్మంగి కవితాస్వామి 'ముందడుగు'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'అమ్మంగి కవితాస్వామి' రచించిన 'ముందడుగు' కవితాసంకలనంలో 86కవితలు ఉన్నాయి. ఆ మూర్తి ఆసాంతం శోభనీయం/ఆ ఇంతి ఆపాదమస్తకం పూజనీయం/మందస్మిత వదనానికి వందనం/మంద గమన చరణాలకు అభివందనం(పేజీ31)–అమ్మపై తనప్రేమను 'కవిత' వర్ణించారు. చక్కనైన పందిరిపైకి/చిక్కగా అల్లుకుని/విరగకాసిన కాతల తీగ అది!(పే42)–అని కవయిత్రి తన నాన్న అమ్మంగి వేణుగోపాల్ కవిత్వాన్ని ప్రతీకాత్మ కంగా పేర్కొన్నారు. ఆర్ద్రత,అనుభూతులతో మరింత ప్రయత్నం చేసి తన నాన్నకు సమతూకంగా కవిత్వం రాయాలని కవయిత్రి ఆశను ఈ కవిత ప్రతిబింబించింది. ఎన్నో కుదిరితే పాటలు హిట్లు/అప్పుడు అందరి మెచ్చుకోళ్ళు(పే58) అంటూ పాట హిట్ కావడానికి ఎన్నోపాట్లు,ఫీట్లు చేయాలని 'కవిత' విస్మయం చెందారు. చెరువుల నిర్మాణాలు/నీటి కరువుల కష్టాలు నేటితో తీరె/మరింక చాలుచాలు (పే76)...నీటికష్టాలపై వచ్చినమార్పు పై కవయిత్రి స్పందన అక్షరాల్లో వొంపింది. రుతువు ఆరంభం ....తొలిదశ నుండి అర్ధశతాబ్దికి చేరువలోకి రావడం తొలి మజిలి...పరిణితి చెందిన ఆలోచనలు, దింపు కున్న బరువులు.. ఆరోగ్యాన్నికాపాడుకుంటూ రెండో మజిలీ.. మలిసంధ్య. అంటూ రెండు దశల్లోని స్నేహ సౌరభాలను,బతుకును కవయిత్రి తలస్తుంది (పే92). లోతుకు వెళ్ళే కొద్దీ/దొరుకుతుంది గుప్తనిధి..అని పుస్తకంపై కవితాస్పందన ఇది(పే100). తలస్నానం కవితలో స్త్రీజీవితంలో /దేహంలో వచ్చే మార్పులను ప్రతీకాత్మకంగా వివరించారు(పే127). కృతుల ఆకృతికి మాతృకవి–అంటూ సరస్వతీమాతను కవయిత్రి కీర్తించారు(పే144). అర్ధశతాబ్ది జీవన ంలో మోసిన జ్ఞాపకాలు,అనుభవాలు,కుటుంబ జీవితాన్ని కవయిత్రి 'అమ్మంగి కవితాస్వామి' తనదైన అనుభూతులను అక్షరీకరించారు. తనదైన జీవితాన్ని ఆమె కవిత్వీకరించిన తీరులో కొత్తదనం ఉంది. అమ్మంగి కవిత ఈ పుస్తకాన్ని తన భర్త టీవీనరసింహస్వామికి ప్రేమతో అంకితమివ్వడం విశేషం..'వీణవేణువైన సరిగమలు విన్నావా... తీగరాగమైన మధురిమ కన్నావా'అంటే ఎలా? 'ఆకాశం దించాలా..నెలవంక తుంచాలా.. సిగలో ఉంచాలా!' అంటూ సాహిత్యాన్ని సమ్మోహనాన్ని వచన కవిత్వంలో ఎలా చూడగలం...? మనసు లాంటి కవిత్వాన్ని చదవుతుంటే కవయిత్రి మనకు చెప్పే జీవిత మధురిమలు నిజంగా సినిమా పాటలకంటే కూడా స్ఫూర్తివంతమనడంలో సందేహం లేదుగా 'స్వామి'..!

## జీవనగీతాన్ని ఆలపిస్తున్న 'వేణుగోపాలుడు'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్.ః ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్ తీసుకువచ్చిన తాజా కవిత్వం 'ముఖచిత్రం' కవిత్వసంకలనం. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిధారెడ్డికి ఈ పుస్తకాన్ని అమ్మంగి అంకితమివ్వడం విశేషం. ఈ కవిత్వపుస్తక విశేషాలు ఇవిగో...ఆమె ముందడుగు వేస్తుంది/ఆ ముందడుగులోనే కొత్త చిరునామా ఉంటుంది/రేపటి సంచికకు ఆమే ముఖచిత్రమవుతుంది(పే24)కవిత ఆశావాదానికి ప్రతీకగా నిలుస్తుంది. హక్కుగా నీ ముందు అల్లరి చేసిన వాళ్ళమే /ఇంత సందడి ప్రపంచాన్ని వ దలి/ఒక్కదానివి ఎట్లా ఉండగలుగున్నావో అక్కడ(పే39) –అని అమ్మస్మృతిలో కవి విలపిస్తాడు. ఘోర కరోనా వ్యూహంలో చిక్కుకున్న ఇటలీని కోలుకొమ్మని కవి ఇటలీచారిత్రిక ప్రశస్తిని వివరించారు(పే50). ఇల్లు కవితలో కుటుంబ విశిష్టతను కాలం చేసే మార్పులను ఆర్ద్రంగా వివరిస్తాడు కవి. ఎన్ని అడ్డుగోడలు మొలిచినా పిల్లల సాక్షిగా కలసిపోవాలనే ఆశలను చిగురింపచేసి బలగం ప్రశస్తిన తెలిపాడు కవి(పే59). నిన్నటి ఆశ యాలకు/ఈనాటి ఆకాంక్షలకు/రేపటి స్వప్నాలకు /కేంద్రం ఇల్లు–అంటాడు కవి. పెళ్ళి ఆల్బమ్‌ను మోసుకుంటూ వెళ్ళిపోయే ఆడపిల్ల,పట్నం వెళ్ళిపోయే పిల్లవాడు కొత్తిల్లు హాస్టల్ ,జననం కన్నీరు చిలకిస్తుంది .మరణం కన్నీరు పలికిస్తుంది..అమ్మ పటం ఒకరికి నాన్నపటం ఒకరికి అంటూ కన్నవారు విడిపోవడం..కానీ పిల్లల నవ్వులతో ఇల్లుద ్దరిల్లుతుంది .ఆ చప్పుడుకు అడ్డుగోడ పునాదులు కదిలిపోతాయి ..అంటూ కవి కుటుంబాలు బతకాలని కోరుకుంటున్నాడు. గుండెలో జ్వాలాముఖిని మోస్తూ అగ్నిశ్వాసను పీలుస్తున్నవాడు అతడు ..అతడే నిఖిలేశ్వర్(పే76) తన మిత్రుడు నిఖిలేశ్వర్‌పై కవి స్పందన అది. అనాథలు తమ దీనగాథలను చెప్పుకునేది ఆదికవితోనే(పే92) అంటూ జ్ఞానాన్నిప్రతీకగా చెబుతున్నాడు కవి. దేహానికి డెబ్బై..కలానికి యాభై..తీసివేతను నమ్మినా బ్యాలెన్స్ ఇరవై అంటూ కవిత్వంలో నవీనతలను చూపాడుకవి. తొందరలేదు తొంబై చాలు ..మనసు వయసు మాత్రం ఎప్పుడూ ఇరవై రాస్తూపోదాం..అంటూ కవి చివరిపేజీలో చేసిన డిక్లరేషన్‌కు 10యాడ్ చేద్దాం..నిండు పున్నమిలా కవిత్వం.. కవి జీవితం సాగాలని కోరుకుందాం!!

## నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు






హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు వారి పండుగలలో అతి ముఖ్యమైన పండగ సంక్రాంతి. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలోని తెలుగు ప్రజలు ఈ పండగను ఎంతో ఘనంగా జరువుకుంటారు. ప్రతి ఇంట్లోను పిండి వంటలు గొబ్బిళ్ళు, ముగ్గులు, కోడి పందేలు, ఆట పాటలతో ఎంతో సందడిగా మూడు రోజులు భోగి, సం క్రాంతి, కనుమ పండుగలతో సంతోషంగా గడువుతారు. అలాంటి ఈ సం క్రాంతి సంబరాలను నారాయణ పాఠశాల దిల్ సుఖ్ నగర్ విద్యార్థులతో ఎంతో ఘనంగా జరువుకున్నారు. కార్యక్రమానికి జిఎం గోపాల్ రెడ్డి , ఏజీఎం హే మంబర్ , కోఆర్డినేటర్స్ గాయత్రి , స్వప్న , పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్స్ సౌమ్య, దుర్గాభవాని పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేసారు.

### శ్రీ రామ తారక మహా మంత్ర యజ్ఞాము, మహా సామ్రాజ్య పట్టాభిషేకము

## కార్యక్రమ ఆహ్వాన పత్రికల విడుదల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅయోధ్యలో భవ్యమైన రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రద్ధా భక్తులతో అయోధ్యాపురంలో జనవరి 22న 2024 యావత్ భూ మండలము పులకించి తరించేలా అత్యంత వైభవముగా జరుగబోతున్న బాలరాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకొని బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలోజనవరి 22 న ఉదయం 8 గంటలకు నిర్వహించబోయే శ్రీ రామ చంద్రమూర్తి వైభవాన్ని స్మరిస్తూ శ్రీ రామ తారక మహా మంత్ర యజ్ఞము, శ్రీ రామ మహా సామ్రాజ్య పట్టాభిషేకము కార్యక్రమ ఆహ్వాన పత్రికలను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, శ్రీ రాజరాజేశ్వరి శక్తి పీఠ జగాన్మత సేవలో మొల్లూరి నవీన్ శర్మ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ధ్యాసాంజనేయ ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, సోమిరెడ్డి, పద్మారెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీదర్‌రావు, శేఖర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, దాసరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన చింతల రజినీకాంత్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజినీకాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సచివాలయనగర్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, వనస్థలిపురం కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్‌లు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించి చింతల రజినీకాంత్ సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పంబ శేఖర్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, రాష్ట్ర యూత్ అద్యక్షులు కట్ట రవి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షురాలు చింతల విజయలక్ష్మి, మిట్టా రామ్మోహన్, విజయ్‌కుమార్, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# జనసేస్తం దిన పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: జనసేస్తం దిన పత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన పీఎంర్ ఫౌండేషన్ ఛైర్మన్ పులి మామిడి రాజు ఆవిష్కరించారు. జనసేస్తం దినపత్రిక తీసుకొచ్చిన 2024 క్యాలెండర్ చాలా బాగుందని, సంవత్సరంలోని ప్రతినెలా ఆలోచించే విధంగా దృశ్యాలు ఉన్నాయని రాజు అన్నారు. జన నేస్తం దినదిన అభివృద్ధి చెందాలని ప్రజల సమస్యల కొరకు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు సతీష్ చంద్ర తివారి, అడ్వకేట్ మల్లేశం, శ్రీధర్ కుమార్, సిటిజన్ ఆస్పత్రి మేనేజర్ రమేష్, రాజు కుమార్, జీవన్, చింటూ, నల్లసాయి, కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, మద్దికుంట ఉపసర్పంచ్ సుభాన్, సోమశంకర్ ,జన నేస్తం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాల లోహిరి సంక్రాంతి

## భోగి, సంక్రాంతి, కనుమ ప్రాముఖ్యత



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; సంక్రాంతి అభ్యుధయ కాముకులను కూడా సంప్రదాయం వైపు మళ్ళిస్తుంది. పండుగలు, పర్వాలు వచ్చినప్పుడల్లా అభ్యుదయ కవులు సైతం సంప్రదాయం వైపు మొగ్గుచూపుతారు. అసలు అదే ఈ పండుగల లక్ష్యంగా కనబడుతుంది. భోగి, సంక్రాంతి, కనుమ సంక్రాంతికి ముందే నెల పెట్టడం అని ముగ్గులు పెట్టడం, గొబ్బెమ్మలతో అలంకరించడం నెలరోజులపాటు సాగుతుంది. చివరి రోజున రథం ముగ్గును వేస్తారు. జానపదుల కళలు ఈ సంక్రాంతి పండుగ ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా బహిర్గతమవడమే కాకుండా ప్రదర్శింపబడతాయి. వీటిలో చెప్పుకోతగ్గది గంగిరెద్దుల ఆట. కొన్ని గ్రామాలలో ఐతే 'కోడి పందాల ఆట' కూడా ఆడుతారు. ఇంకా సంక్రాంతి ప్రత్యేకత శాస్త్రపరంగా చాలా ఉంది. నక్షత్రాల ఇరువది ఏడు. మళ్ళీ ఒక్కొక్క నక్షత్రానికి నాలుగు పాదాలు. మొత్తం 108 పాదాలుగా విభజింపబడినాయి. తిరిగి 108 పాదాల్నీ 12 రాశులుగా విభాగించారు. సూర్యుడు నెలకొకరాశిలో ప్రవేశిస్తాడు. సూర్యుడు ఏ రాశిలో ప్రవేశిస్తే ఆ రాశి ఆ సంక్రాంతిగా వ్యవహరింపబడుతుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించినప్పుడు ఆ రాశిని 'మకర సంక్రాంతి' అని అంటారు.హిందువులు అంతా పెద్దల నుండి పిన్నల వరకు అత్యంత ప్రీతిపాత్రంగా ఆచరించే పండుగలలో సంక్రాంతి ప్రముఖస్థానం సంపాదించుకుంది. ఇది పుష్యమాసంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన పుణ్యదినం. ముగ్గులు ఈ సంక్రాంతిలో సం అంటే మిక్కిలి క్రాంతి అంటే అభ్యుదయం. మంచి అభ్యుదయాన్ని ఇచ్చు క్రాంతి కనుక దీనిని సంక్రాంతి గా పెద్దలు వివరణ చెబుతూ మకరం అంటే! మొసలి. ఇది పట్టుకుంటే వదలదు అని మనకు తెలుసు. కాని మానవుని యొక్క ఆధ్యాత్మిక మార్గానికి అడుగడుగునా అడ్డుతగులుతూ, మోక్షమార్గానికి అనర్హుని చేయుటలో ఇది అందవేసినచేయి! అందువల్ల ఈ మకర సంక్రమణంపుణ్యదినాలలో దీని బారినుండి తప్పించుకునేందుకు ఒకటేమార్గం అది ఎవరికి వారు యధాశక్తి 'లేదు' అనకుండా దానధర్మాలు చేయుటయే మంచిదని, శాస్త్రకోవిదులు చెబుతూ ఉంటారు. అలా! కేవలం అప్పుడే కాకుండా! నిత్య జీవనంలో కూడా దాని బారిని పడకుండా చూచుకుంటూ ఉండాలికదా! మరి. ఇక ఈ పండుగల లోని విశిష్టత ఏమిటో తెలుసుకుందాం.తెలుగువారికి అత్యంత ప్రియమైన పండుగలు, వరుసగా మూడు రోజులు వచ్చే పండుగలు ఇవే! ముఖ్యంగా 'సంక్రాంతి' అని పిలుచుకుంటాం. దీనిని పెద్ద పండుగ అని కూడా అంటారు. పుష్యమాసంలో వచ్చే ఈ పండుగకు ఇంటికి ధనధాన్య రాశులు చేరతాయి. పౌష్యలక్ష్మితో కళకళలాడే గృహ ప్రాంగణాలతో, ఇల్లిల్లూ ఒకకొత్త శోభతో వెలుగుతూ ఉంటుంది. ఇంకా ఈ పండుగ వస్తుందంటే పిండి వంటలతో ముఖ్యంగా అరిసెలు, చక్రాలలతో అందరి ఇళ్ళు ఘుమ ఘుమ లాడుతూ ఉంటాయి.మొదటి రోజు 'భోగి'. మూల మూలల చెత్తా, పనికిరాని కర్ర దుంగలూ ఓచోట చేర్చి, భోగి మంటలు వేసి, ఎముకలు కొరికే చలిని తరిమి కొడతారు. ఇళ్ళలో బొమ్మల కొలువులు, చిన్న పిల్లలకి భోగి పళ్ళు దిష్టి తీయడం వంటి ఆచారాలు సంబరాన్ని తెస్తాయి. పంట చేతికొచ్చిన ఆనందలో ఇళ్ళకు అల్లుళ్ళని, కూతుళ్ళని ఆహ్వానిస్తారు.రెండో రోజు 'సంక్రాంతి'. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే శుభదినం. ఈ పండుగకు కొత్తశోభ తీసుకురావడానికి, వారం, పది రోజుల ముందే ఇళ్ళకు సున్నాలు, రంగులు వేయడం అనవాయితీ. చనిపోయిన పెద్దలను తలచుకుని మొక్కుతారు. పిండివంటలు చేస్తారు. నలుగురికీ పంచిపెట్టి, తాము తిని సంబరంగా గడుపుతారు.మూడో రోజు 'కనుమ'. దీన్నే పశువుల పండుగ అని అంటారు. తమ చేతికొచ్చిన పంటను తామేకాక, పశువులూ, పక్షులూ పాలుపంచుకోవాలని పిట్టల కోసం ధాన్యపు కంకులు ఇంటి గుమ్మాలకు కడతారు. పల్లెల్లో పశువులే గొప్పసంపద. అవి ఆనందంగా ఉంటే రైతుకి ఉత్సాహం. పంటల్లో వీటి పాత్ర ఎంతో ఉంది. వాటిని ప్రేమగా చూసుకొనే రోజుగా కనుమను భావిస్తారు. గొబ్బెమ్మల పూజ, గంగిరెద్దుల హడావుడి, హరిదాసుల రాకడ, కోడిపందాలు, ఎడ్లపందాలు, బంతిపూల తోరణాలు, కొత్త జంటల విహారాలు, ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.ఇంతటి విశిష్టమైన పండుగ వింతశోభలు తిలకించాలి అంటే గ్రామసీమలే పట్టుగొమ్మలు. ప్రతి ఇల్లు నూతనంగా ముత్యాల ముగ్గులతో పచ్చని తోరణాలతో, కళకళలాడుతూ! సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానిస్తూ ఉంటాయి. ఇక ధనుర్మాసము ప్రారంభమైన నాటినుండి వివిధ ఆలయాలలోని అర్చకస్వాములు సంక్రాంతి నెలపట్టి సూర్యోదయానికి పూర్వమే మంగళవాయిద్యాలతో నదీజలాలను తీర్థంబిందులలో తోడ్కొని వచ్చి విశేషార్చనలు నిర్వహిస్తారు. ఇంటిముందు కన్నెపిల్లలు కళ్ళాపులు చల్లుతూ! ప్రతిరొజు వివిధ రకాల ముగ్గులతో! సప్తవర్ణాల రంగవల్లికలను తీర్చిదిద్ది ఇంద్రధనుస్సులను ముంగిట చూస్తున్నట్లు భ్రమింపచేస్తారు.ఇంత చక్కని ఆనందాన్ని మనకు అందించే సంక్రాంతి పండుగలు మనం జరుపుకుని మహారాణిలావచ్చే ఆ సంక్రాంతి లక్ష్మిని మన ముంగిటలోనికి ఆహ్వానం పలుకుదాం. మరియు ఈ పండుగకు ప్రత్యేకంగా జరుపుకుందాం.

# కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి బిఆర్ఎస్ నాయకుడు

## కేజేఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో గత 30సంవత్సరాలుగా శ్రీకాకుళం నుంచి వచ్చి జీవిస్తున్న కళాకారులు కళలు కనుమరుగవుతున్న సమయం లో కే జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కళాకారులను ప్రోత్సహిస్తూ మీరు చల్లంగా ఉండాలి ఇంకా ఎన్నో కార్యక్రమం చేయాలి మీ కళలతో ప్రజలను అందరినీ మెప్పించాలని తన తండ్రి కొత్వాల్ జయరాం రెడ్డి జ్ఞాపకార్థం 18వేల రూపాయలతో హార్మోనియం పెట్టె ఇప్పించారు.కళాకారులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ కళాకారులు అంతరిస్తున్న టైం లో ప్రోత్సహిస్తూ మాకు హార్మోనియం పెట్టె ఇప్పించడం చాలా సంతోషంగా భావిస్తున్నాను. ఆనంద్ కృష్ణ రెడ్డి మేలు ఎప్పుడు మర్చిపోమని ఆనంద్ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి

## కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో పలు సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు భూకబ్జాలు చేపట్టిన,అక్రమ నిర్మాణాలు,చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో ప్రభుత్వ భూములను,చెరువులని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసేవారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి అన్నరు.కొంతమంది భూ కబ్జాదారులు గతంలో ఇదేవిధంగా ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమించి వెంచర్లు, విల్లాలు నిర్మించి అమ్ముకున్న వ్యవహారం రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు తెలిసి హెచ్చరించారు.అయినా సదరు వ్యక్తి అధికారుల సూచనలు లెక్కచేయకుండా మరల ప్రభుత్వ స్థలాలలో, చెరువులు చెరువుకుంటలలో, నాళాలపై ఆక్రమించడంతోపాటు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి అధికారుల నిఘా లోపం వల్లనే అక్రమ నిర్మాణాలు వేలుస్తున్నాయని స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అహ్మదీపూర్‌లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



గజ్వేల్, మేజర్ న్యూస్: గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో అహ్మదీపూర్ గ్రామంలో ఆదివారం మండల స్థాయి క్రికెట్ పోటీలను గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ని ఆర్గనైజర్ అనంత రాములు చారి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ అనంత రాములు చారి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి మండలంలోని కొల్గూర్, పిడిచేడు, వెంకటరావుపేట్, సింగాటంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు వచ్చి టోర్నమెంట్ ఆడుతున్నారన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు ఈనెల 16 తేదీన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద సిరిస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, టోర్నమెంట్ బెస్ట్ అవార్డ్స్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాతోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్ గా మదాసు శ్రీనివాస్, పాల రమేష్ గౌడ్, మాదోజు శ్రీనివాస్ చారి, మల్లికార్జున్, ఎర్ర ఎల్లం, కే బి జనార్దన్ రెడ్డి, కే నాగరాజు బోరన కనకరాజు, రఫీ, హమద్, ప్రభాకర్, రాజ్ కుమార్ మాదాస్ నరేష్, సిహెచ్ నరేందర్ రెడ్డి తదితరులు సహకరించారన్నారు.

# ఇస్లాంపూర్ రామప్ప జాతరకు ఏర్పాట్లు

**-నేటి నుంచే జాతర ఉత్సవాలు మొదలు, పల్లె జనాన్ని విశేషంగా ఆకట్టుకుంటున్న రామప్ప గుట్ట**

**ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ సుకన్య రమేష్**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పచ్చని పంట పొలాలు , ఎత్తయిన గుట్టలు, మరోవైపు దట్టమైన అడవి దాని మధ్యలో విశాలమైన బల్ల పరుపు బండపై స్వయంగా ఉద్భవించిన శివలింగం.. అయోధ్య శ్రీరాముడు భద్రాచలం వెళుతూ మార్గమధ్యంలోని ఈ గుట్ట పైన కాలు మోపి సేద తీరినట్లు ఆనవాళ్లు ఉండడంతో రాముడు పాదం మోపడం వల్ల ఈ గుట్టకు రామప్ప గుట్టగా, స్వయంగా ఉద్భవించిన శివలింగాన్ని రాముడు దర్శించడం వల్ల రామలింగేశ్వర స్వామిగా నామకరణంతో గుట్ట ప్రసిద్ధి చెందింది. తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామ శివారులో ఉన్న రామప్ప గుట్టపై ప్రతి ఏటా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు జరగడం పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తోంది. ఈ ప్రాంతంలో కోరిన కోరికలు నెరవేరే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ఈ రామప్ప గుట్టకు గొప్ప పేరు ఉంది. ఈ గుట్టపై మూల విరాట్ రామలింగేశ్వర స్వామి ఆలయం ఏర్పాటు మొదలుకొని గుట్ట కింది భాగంలో ఉన్న కోనేరులో ఎప్పటికీ నీళ్లు నిలువ ఉండడం, మరోవైపు గుట్ట అడుగు భాగంలో సొరంగ మార్గం ఉండడం వరకు అన్నీ ప్రత్యేకతలు మహిమలే కనిపిస్తుంటాయి. పూర్వకాలంలో మునీశ్వరులు ఇక్కడ గుట్టపైన తపస్సు చేసే వారని, దగ్గరలోని రామప్ప చెరువులో స్నానాలు చేయడం కోసం ఈ సొరంగ మార్గాన్ని మునీశ్వరులు ఏర్పాటు చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. మునీశ్వరులు తపస్సు చేసిన ప్రదేశంలో ఇప్పటికీ ఐదు అడుగుల ఎత్తులో వాల్మీకం పుట్ట కనిపిస్తుంది. రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతుంటాయి. గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రామాలయం పున నిర్మాణం జరిగింది. దాతల విరాళాలతో వినాయకుని గుడి నవగ్రహాల గుడి నిర్మించబడింది. ముఖ్యమైన ఆలయాలకు తోడుగా ఇక్కడ ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం లోని పచ్చని చెట్లు పూల మొక్కలతో రామప్ప గుట్టకు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వరుసగా మూడు రోజులపాటు రామప్ప గుట్టపై జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి ప్రధానంగా గ్రామీణ ప్రాంతం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్న రామలింగేశ్వర స్వామి గొప్ప మహిమాన్విత దేవుడిగా కొనియాడ బడుతున్నాడు. ఈసారి జాతర ఉత్సవాలు 15 16 17 వ తేదీలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్ తెలిపారు. మొదటిరోజు సోమవారం నాడు ధ్వజారోహణం అంకురార్పణం దీప స్థాపన రామలింగేశ్వర స్వామికి అభిషేకం సాయంత్రం పూట ఇస్లాంపూర్ గ్రామస్తులచే ఎడ్ల బండ్ల ఊరేగింపు తదితర కార్యక్రమాలు కొనసాగుతాయి మంగళవారం ఇస్లాంపూర్ గ్రామంలో గోపాల కాల్వల వేడుక పెద్ద ఎత్తున జరుగుతుంది ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. బుధవారం గుట్టపైన స్వామివారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా రామప్ప గుట్ట పరిసరాల్లో పలు రకాల స్టాళ్లు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు మొదలయ్యాయి. మెదక్, సిద్దిపేట సంగారెడ్డి కామారెడ్డి తదితర జిల్లాల నలుమూలల నుండి భక్తజనం ఆటోలు ఎడ్లబండ్లు ట్రాక్టర్లు, వ్యాన్లు, కార్లు ద్విచక్ర వాహనాలు కాలినడకన కూడా రామప్ప జాతరను చూడడానికి తరలివస్తుంటారు మధ్యాహ్నం నుండి మొదలుకొని అర్ధరాత్రి వరకు జనాలు జాతరకు వస్తూనే ఉంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నీటి వసతిని కల్పిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. గొప్ప చరిత్ర కలిగిన రామప్ప గుట్ట పై రాష్ట్ర ప్రభుత్వం సరైన దృష్టిని పెడితే ఇది ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా వెలుగొందే అవకాశాలు బాగా ఉన్నాయి. దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ గుట్టను మరింత అందంగా ఆకర్షనీయంగా తీర్చిదిద్ది పర్యాటక శోభను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**



రాయపోల్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని తెలిపారు. మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఆనందంగా చిన్న పెద్ద ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ అన్నారు. ఆడపడుచులు రంగు రంగుల ఇంటి వాకిళ్లలో ముగ్గులతో సుందరంగా ముస్తాబు చేసి గొప్పగా జరుపుకుంటారని తెలిపారు.ఆకాశంలో గాలిపటాలు కనిపించాయంటే సంక్రాంతి వచ్చేసింది అని అర్థం చేసుకోవచ్చు. కొందరు సరదా కోసం మరికొందరు పోటీలో గెలవడం కోసం ఇలా చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ గాలిపటాలను ఎగరవేస్తారు. అలాగే గాలిపటాలను ఎగర వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కానీ ఈ గాలిపటాల వల్ల ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉంటారు.సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురవేసేటప్పుడు విద్యుత్ లైన్లకు దూరంగా బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగురవేయాలన్నారు. విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ ఫార్మల వద్ద గాలిపటాలు ఎగురవేసినట్లయితే మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్స్ ఫార్మర్లపై పడి ప్రమాదాలు,విద్యుత్ అంతరాయాలు కలిగే అవకాశం ఉందని తెలిపారు.అలాగే రోడ్లపై వాహనాలకు అడ్డంగా గాలి పటాలు ఎగరవేస్తే రోడ్డు ప్రమాదంలో జరుగుతాయని, భవనాలపై ఎగురవేస్తే భవనం పై నుండి కిందపడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ గ్రామాలకు వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని విలువైన నగలు వస్తువులు డబ్బులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు.పక్కింటి వారికి కానీ పోలీసులు కానీ సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు.అజాగ్రత్తగా వెళ్లడం వల్ల ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను ఇలాంటి విషాదం లేకుండా పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని సూచించారు.

# గాలిపటం ఎగరవేసిన కార్పొరేటర్



రామచంద్రాపురం మేజర్ న్యూస్ ; సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రామచంద్రపురం కార్పొరేటర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని కైట్ ఫెస్టివల్ ను కార్పొరేటర్ పుష్ప నాగేష్ నిర్వహించారు ఈ సందర్భంగా గాలి పటాలు ఎగుర వేసి అందరిని ఉత్సాహపరిచారు. చిన్నారులకు గాలిపటాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరటర్ పుష్ప నాగేష్ మాట్లాడుతూ చిన్నారుల మధ్య ఈ యొక్క పతంగుల పండుగ సంక్రాంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు డివిజన్ ప్రజలు ఎల్లవేళలా సంతోషాలతో ఉండాలని డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

# భోగి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



కోహెడ మేజర్ న్యూస్ :భోగి పండుగ సందర్భంగా తీగలకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ మ్యకాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించగా మేఘన మెన్స్ ఫ్యాషన్స్ షాప్ యజమాని జాలిగాం సంపత్ బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి శ్రావణపెల్లి శ్రావణి,రెండవ బహుమతి వట్టిపల్లి శ్రావ్య,మూడవ బహుమతి జాలిగాం రమ్య.ఈకార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రేవోజు వరలక్ష్మి, రాగుల సంపత్ యాదవ్,తడకల రాజగోపాల్ రెడ్డి,వట్టిపల్లి మాధవరెడ్డి,మహిళ సంఘం అధ్యక్షురాలు కొమ్మిడి శారద,మహిళ సంఘం సి.ఎ శనగరం పద్మ,గ్రామపంచాయతీ కరోబార్ మెట్టు వెంకట్ రెడ్డి,ముంజ గోపి,మెతుకు కనకా రెడ్డి,దశెట్టి అశిరెడ్డి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతలు దక్కడం అందుగుల గ్రామస్థుల అదృష్టం

- గ్రామ సర్పంచ్ జయలక్ష్మిరాజు, బిజెపి మండల కార్యదర్శి వెంకటేష్‌ప్రజాపతి





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జనవరి 14): 5శతాబ్దాల చరిత్ర కలిగిన అయోధ్య రామమందిర నిర్మాణ పూజల అక్షింతలు దక్కడం తమ గ్రామస్థుల అధృష్టమని మాడ్గుల మండలం అందుగుల సర్పంచ్ జయలక్ష్మిరాజు, భారతీయ జనతాపార్టీ మండల కార్యదర్శి అందుగుల వెంకటేష్ ప్రజాపతిలు అన్నారు. పవిత్రమైన స్వామివారి అక్షింతలను తమ గ్రామస్థులకు అందించిన రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే అందిన అయోధ్య రామమందిర అక్షింతలకు ఆదివారం మారపాకుల రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ జయలక్ష్మిరాజు, బిజెపి మండల కార్యదర్శి అందుగుల వెంకటేష్ ప్రజాపతి, పాలకవర్గసభ్యులు, నాయకులు అందుగుల గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి స్వామివారి అక్షింతలను ప్రజలకు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జయలక్ష్మిరాజు, వెంకటేష్ ప్రజాపతిలు మాట్లాడుతూ అయోధ్య రామమందిర అక్షింతలతో అందుగుల గ్రామస్థులందరికి మేలు జరుగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భక్తులు అందుగుల వెంకటయ్య ప్రజాపతి, ఎం.శివకుమార్, సంతోష్ కుమార్, హరికుమార్, మహేష్ గౌడ్, సిహెచ్.అనిల్, స్వామి, అప్పిరాజు, రాజగోపాల్, వెంకటయ్య, మారుపాకుల పెంటయ్య, జగదీశ్వరచారి, సిహెచ్ శ్రీనివాస్, శ్రీరాములు, అందుగుల శివ, శ్రీనివాస్, దామర్ల శ్రీశైలం, కొప్పుల యాదయ్య, సీత వెంకటయ్య, పెద్దయ్య యాదవ్, గ్రామపంచాయతి పాలకవర్గసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తులా కృషి

- సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 14): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు రూపొందించి అమలుచేస్తుందని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మండల ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోవు 5యేండ్ల కాలంలో కాంగ్రె ప్రభుత్వం అమలుచేసే పథకాలతో ప్రజలందరు ఆనందమయ జీవితాలను గడుపుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిచేస్తారని, నియోజకవర్గంలో నియంత పాలకులకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పినట్లు , రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని అంబటి ధీఆశాభావం వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీ న్యయ్ యాత్రకి మద్దతు

**బిఎంసి నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 14); మణిపూర్ నుండి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రారంభించనున్న భారత జోడో న్యయ్ యాత్రకు తన సంఘీభావం ప్రకటిస్తున్నట్లు, మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి వాహనానికి రాహుల్ గాంధీ పోస్టర్ పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జల రామచందర్, బోయినపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ కొవ్వూరు రాకేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సామ బాస్కర్ రెడ్డి, దాసరి కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రానగర్‌లో ముగ్గుల పోటీలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 14); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34 వ డివిజన్ చంద్రానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ ఇ. శేఖర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ టి. జంగయ్య ల చేతుల మీదగా ప్రథమ బహుమతి పూజ కు , ద్వితీయ బహుమతి అనిత కు, తృతీయ బహుమతి మాధవి లకు ముగ్గుల పోటీలో వారికి బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కాలని ప్రెసిడెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా కాలనీవాసులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నేను అనే భావం కన్నా.. నలుగురిలో మనం అనే భావన అంతులేని ఆనందాలన్నిస్తుందని అన్నారు. సంక్రాంతి పరమార్థం కూడా అదేనన్నారు. మన దగ్గర ఉన్న దాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన పండుగ అని కొనియాడారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ రోజున పెద్దలకు తర్పణం విడవటం తరతరాలుగా ఆచారంగా వస్తుందన్నారు. ఈ ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ సిద్దేశ్వర చారి, మధుకర్, భారత్, గోవర్ధన్, రవి, రంజిత్, కాలనీ మహిళలు సోనాలి, పార్వతి, లక్ష్మి, సుప్రియ, చిన్నారులు పాల్గొన్నారు.

## చలో హైద్రాబాద్ పోరు గర్జనను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 14): డప్పు, చెప్పు వృత్తిదారులు, పారిశుధ్యకార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 29 న చలో హైద్రాబాద్ పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేడి మహేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాలమేరకు ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు కొమ్మగళ్ళ నర్సింహ, గడ్డం కృష్ణ, చిన్న జంగయ్య, ముచ్చర్ల నర్సింహ, యాదయ్య, నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీ

- గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం
- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎన్ ఆర్ కృష్ణ



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 14): మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అనంతరం సంఘం అధ్యక్షుడు కృాఎష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి ఉత్సవాలలో ఆడపడుచులకు ఎంతో ఇష్టంగా కళాత్మకంగా వేసే రంగవల్లు ను ముగ్గుల పోటీలో వారి కలను గుర్తించి బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి జోగు స్రవంతి 2016 రూ. రెండవ బహుమతి బండి దమయంతి 1016 రూ. మూడవ బహుమతి మస్కు కీర్తి 500 రూ. అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల చంద్రయ్య. అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జోగుసత్యం. యువజన సంఘం గౌరవ అధక్షులు మెతుకుపల్లి రమేష్. ఎన్ ఎల్ కృాఎష్ణ. కందుకూరి శివ. మస్కు గణేష్. అరుణ్. కందుకూరి కుమార్ పాల్గొన్నారు.

# కందుకూరు మండల కేంద్రంలో భోగి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 14): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తొలిరోజు భోగి వేడుకులు కందుకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నవతరం యూత్ ఆధ్వర్యంలో తెల్లవారు జామున భోగి వేశారు. కార్యక్రమంలో తల్లోజు వినోద్ చారీ, సతీష్ కుమార్,ఎండి అజీజ్, ఎండి ముకీమ్, విఘ్నేష్, నిశాంత్, సత్తయ్య, అభి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ సత్తా చాటిన వికలాంగుడు 18 ఏళ్ల కుర్రాడు అజయ్

### మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న అజయ్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 14): బషీరాబాద్ పట్టణంలో బిఎంఆర్ - ఎంఎన్ఆర్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో 18 ఏళ్ల కుర్రాడు అజయ్ సత్తాచాటారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచి తమ జట్టుకు కష్ట సమయంలో వికెట్లు తీసి విజయతీరానికి తీసుకెళ్లాడు. అజయ్ ఆట తీరుని చూసి గ్రామస్తులు వీక్షకులు ఆచార్యపోయారు. అంగవైకల్యంతో వంటి చేత్తో తనకున్న క్రికెట్ క్రీడ పట్ల ఉన్న ఆసక్తి నైపుణ్యంతో తమ జట్టును విజయం సాధించే విధంగా కష్టపడ్డాడు. ఒక ఓవర్లో ఎలాంటి పరుగులు ఇవ్వకుండా రెండు వికెట్లు తీసుకోవడం అందరికీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది ఆ మైదానంలో మొదటిసారిగా జరిగింది. అజయ్ వేసిన రెండో ఓవర్లో మూడు వికెట్లు తీసుకొని 8 పరుగులు సమర్పించుకున్నాడు. మైదానంలో ఉన్న క్రీడ అభిమానులకు మరింత ఉత్తేజాన్ని కలిగించి క్రికెట్ నైపుణ్యంతో కూడిన ఆట అని తాను బుజువు చేశాడు.

## నేడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చైతన్య నగర్‌కు రాక

### బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 14): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు కేంద్ర మంత్రి ఇన కిషన్ రెడ్డి నేడు తాండూరు సెగ్మెంట్ పెద్దేముల మండలం చైతన్య నగర్ గ్రామానికి రానున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఆదివాసీ గిరిజన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పీఎం జన జాతీయ ఆదివాసీ న్యాయ అభియాన్ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేస్తుందని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ చెప్పారు. మంత్రి హైదరాబాద్ నుండి ఉదయం 8గంటలకు బయలు దేరి పదిన్నర గంటలకు అనంతగిరి కొండల్లోని అనంత పద్మనాభస్వామి వారిని దర్శించుకొని 11 గంటలకు చైతన్య నగర్ కు చేరుకుంటారని రమేష్ కుమార్ చెప్పారు.

## సంక్రాంతి పండగ బిన్నమైంది

### దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14): సృష్టి మనుగడకు సూర్యడి పాత్ర సాటిలేనిది రంగు రంగుల పతంగులతో సూర్యుడికి కృతజ్ఞతలు తెలపడం ఆనవాయితని దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. భోగీ పండగ రోజు పిల్లలతో కలిసి పతంగుల ఎగిరేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పండుగలన్నీ చంద్రుడి గమనం మీద అదారపడి జరిగితే సంక్రాంతి మాత్రం సూర్యుడి గమనం ఆధారంగా జరుగుతుంది అందుకే అన్నీ పండగలకంటే సంక్రాంతి పండగ బిన్నంగా ఉంటుందని సర్పంచ్ కె రాజిరెడ్డి తెలిపారు. రంగవల్లులు భోగీ మంటలు గొబ్బెమ్మలు చేయడం కష్ట జీవులు చేతివృత్తిదారులకు తిండి గింజలు దానం చేయడం సంక్రాంతి పండగ ప్రత్యేకతన్నారు.

## బొంపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

### గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేత

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఆదివారం నాడు బోయిని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ప్రథమ బహుమతి రూ. 5000, ద్వితీయ బహుమతి రూ. 3000 ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారుగుడిసె రాము, భాస్కర్, హైమాద్, బషీర్, కోళ్ల నర్సింలు, ఉదంరావు పల్లి యాదయ్య, సంద భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మెన్ సునితా సంపత్ అభిమానుల మధ్య భీమ్ శెట్టి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

### -మెగా రక్తదాన శిబిరం -జన్మదిన వేడుకలలో పాల్గొని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 14): మండల పరిధిలోని చేన్నారం గ్రామం దగ్గర గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్,తాండూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలలిపారు. తాండూరు జిల్లా ఆసుపత్రి సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎంతో మంది యువకులు అభిమానులు ముందుకు వచ్చి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి ఎమ్మెల్యే అన్నారు. మీరు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని నిండు నూరేళ్లు మీరు ఆనంద ఆరోగ్యాలతో,కీర్తి సంపదలతో వర్ధిల్లాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అన్నారు. పలువురు కాంగ్రెస్ నేతలు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఉజ్వలమైన ప్రజాజీవితాన్నిసంపూర్ణ ఆయురారోగ్యాలను అందుకోవాలని మనసారా





కోరుకుంటున్నాను'ఈ కార్యక్రమంలో యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్బిఎల్ బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యగాళ్ళ భీమప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సిములు ,జుంటుపల్లి అశప్ప, అగ్గనూర్ సర్పంచ్ భీమప్ప బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప, హనుమంతు ముదిరాజ్, కుర్వ మైపాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

### -రైస్ మిల్లర్ల అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్ రెడ్డి - క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టుల బహుకరణ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14): గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రైస్ మిల్లర్ల అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలలో పాల్గొని క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం ఏర్పడుతుందని, స్నేహభావం అలవడుతుందని తెలిపారు. చిన్నతనం నుండే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, స్థానిక నాయకులు కడుమూరు రాంరెడ్డి, ఏదుల సంతోష్ గౌడ్, క్రీడాకారులు సేవకు సంతోష్, నర్సింలు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నరేష్ గౌడ్, బిమయ్య, లోడ్డ నరసింహులు గౌడ్, కోట్ల సాయి కుమార్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14): దోమ మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ బల్ల వెంకట్ రాణి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి రూ. 2011, ద్వితీయ బహుమతి రూ. 1011 బహుమతులు సర్పంచ్ బల్ల వెంకట్ రాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన ఆరుగురిపై కేసులు నమోదు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి, ఉడిమేశ్వరం గ్రామాల శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు కొడంగల్ హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు. చిట్లపల్లిలో శనివారం సాయంత్రం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు సీఐ రాములు ఆదేశానుసారం పోలీసు సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు తెలిపారు. వారి దగ్గరి నుంచి రూ.2620 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకోగా. ఆదివారం ఉడిమేశ్వరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి దగ్గరి నుంచి రూ.7900 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదుతో దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 14): దోమ మండలపరిధిలోని కొండాయపల్లి గ్రామంలో ఆదివారం నాడు ప్రతి ఇంటికి వెళ్లి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య 500 సంవత్సరాల నాటి వివాదానికి పరిష్కారం లభించి జనవరి 22 న శ్రీరాముల వారి ప్రాణా ప్రతిష్ట జరుగుతున్నందున అక్షింతలు ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో ఆదివారం కొండాయపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళా సంఘం అధ్యక్షులు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకి అయోధ్య రామయ్య అక్షంతల వితరణ

## – శ్రీ రామ బజనలతో హోరెత్తిన కోహెడ వీధులు



కోహెడ మేజర్ న్యూస్ :శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ ఆలయంలో పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం ఆదివారం రోజున కోహెడ మండల కేంద్రంలో గడపగడపకి అక్షంతలను వితరణ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, కోహెడ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీరామ జయ రామ.. జయ జయ రామా అని భజన కీర్తనలు చేస్తూ విస్తృతంగా ప్రతి వాడవాడకు ప్రతి ఇంటికి అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయుల ఆకాంక్ష జనవరి 22న అయోధ్యలో భవ్యమైన దివ్యమైన శ్రీ రామ మందిరంలో భగవాన్ శ్రీ బాల రాముడు కొలువుదీరనున్నాడని 500 సంవత్సరాల భారతీయుల కళ నిరవేరబోతుందని, రామరాజ్యం రబోతుందని, ఈ శుభ సందర్భాన్ని దేశ ప్రజలందరు ఒక దీపావళి పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం,కోహెడ ఉపసర్పంచ్ యాదవ్ అశోక్, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు,మాజీ సర్పంచ్ బొమ్మిడి జగన్ రెడ్డి,మంద రాజయ్య, ముంజ మల్లికార్జున్, ముంజ సంపత్, గుగ్గిల శీను, బంద వెంకటస్వామి, వేల్పుల శంకర్, మామిడి కరుణాకర్, ముంజ ప్రకాష్, వార్డ్ మెంబర్లు డైరెక్టర్లు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అహ్మదీపూర్‌లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో అహ్మదీపూర్ గ్రామంలో ఆదివారం మండల స్థాయి క్రికెట్ పోటీలను గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ని ఆర్గనైజర్ అనంత రాములు చారి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ అనంత రాములు చారి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి మండలంలోని కొల్గూర్, పిడిచేడు, వెంకటరావుపేట్, సింగాటంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు వచ్చి టోర్నమెంట్ ఆడుతున్నారన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు ఈనెల 16 తేదీన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద సిరిస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, టోర్నమెంట్ బెస్ట్ అవార్డ్స్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాతోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్ గా మదాసు శ్రీనివాస్, పాల రమేష్ గౌడ్, మాదోజు శ్రీనివాస్ చారి, మల్లికార్జున్, ఎర్ర ఎల్లం, కే బి జనార్ధన్ రెడ్డి, కే నాగరాజు బోరన కనకరాజు, రఫీ, హమద్, ప్రభాకర్, రాజ్ కుమార్ మాదాస్ నరేష్, సిహెచ్ నరేందర్ రెడ్డి తదితరులు సహకరించారన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయ్

## – యువజన సంఘం నాయకులు కీసరి నరేష్ గౌడ్



గజ్వేల్, మేజర్ న్యూస్; క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని యువజన సంఘం నాయకులు కీసరి నరేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ముదిరాజ్ టీమ్ మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగింది. యాదవ్ టీమ్ రెండవ బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గెలిచిన టీమ్ యువకులకు బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది.

అనంతరం కీసర నరేష్ గౌడ్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని, యువత క్రీడల్లో రాణించాలని కోరారు. విద్యతోపాటు, క్రీడల్లో కూడా యువత రాణించాలని ఆయన సూచించారు. అనంతరం క్రీడాకారులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఆపరేట్ చేస్తూ కార్మికుడి మృతి

## నాగులపల్లి ఎస్వీఎస్ కన్ స్ట్రక్షన్స్‌లో ఘటన



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; మిషన్ ఆపరేట్ చేస్తూ అదే మిషన్ తగిలి కార్మికుడు మృతి చెందిన ఘటన నాగులపల్లి ఎస్వీఎస్ కన్ స్ట్రక్షన్స్ లో చోటుచేసుకుంది. బానూ ర్ బీడీఎల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు చంద్రంపేట గ్రామం, సాలూరు మండలం, విజయనగరం జిల్లాకు చెందిన చింత కుర్మా నాయుడు(34) విశాఖపట్నం లోని ఎస్వీఎస్ కన్ స్ట్రక్షన్స్ లో పవర్ బూమ్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా సంక్రాంతి పండుగకు నాలుగు రోజుల ముందే రామచంద్రాపురం మండలం నాగులపల్లి లోని ఎస్వీఎస్ కన్ స్ట్రక్షన్స్ కు బదిలీపై వచ్చాడు.శనివారం సాయంత్రం పవర్ బూమ్ మిషన్ ఆపరేట్ చేస్తుండగా మిషన్ కుర్మా నాయుడు తలకు బలంగా తగలడంతో తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు అడుగగా సంస్థ నుంచి ఇచ్చేది లేదని మొండికేయడంతో ఐ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి సంస్థ ప్రతినిధులతో మాట్లాడడంతో ఐదు లక్షల 50 వేలు, దాన సంస్కారాలకు మరో 50 వేలు సంస్థ నుంచి వచ్చే బెనిఫిట్స్ ఇచ్చేందుకు అంగీకరించారు. మృతుడి తమ్ముడు లోకేశ్వరరావు ఫిర్యాదు మేరకు బీడిఎల్ ఎస్ ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన వి.ప్రత్యూష రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:భోగి,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ఆదివారం సిద్ధి వినాయక కమిటీ అధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను వి.ప్రత్యూష రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అందమైన రంగవల్లులు వేసి విజేతలుగా నిలిచిన మహిళలకు ఆమె బహుమతి ప్రధానం చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 100మంది మహిళలకు కమిటీ సభ్యులతో కలిసి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మూడు రోజుల సంక్రాంతి పండుగను ప్రజలంతా సుఖ:సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



మునిపల్లి, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండల ప్రజలకు స్థానిక జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ , బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యలనిచ్చే భోగి సరదానిచ్చే సంక్రాంతి కమ్మని కుసుమ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులు నింపాలని ప్రజలందరి జీవితాల్లో అరిష్టాలను, చెడును దహింపజేసి సకల భోగభాగ్యాలను పంచేలా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని, సుఖ సంతోషాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.